## సంపాదకీయం

# అధర్మ నేరస్థల!

న్యాయ స్థానాలలో నేరాలు రుజువవుతాయి. నేరస్తులు శిక్షించబడ తారనీ ఇప్పటికీ చాలామందే నమ్ముతారు. ప్రజాస్వామ్య దేశం మనది, అందరికీ సమానంగా హక్కులు దక్కుతాయీ అని కూడా అనుకుం టాము. ప్రజలెన్నుకున్న నాయకులు, ప్రజల బాగోగులు అన్నీ చూసు కుంటారనీ ఎన్నెన్నో ఆశలున్న, కలలున్న అమాయక అజ్ఞాన అల్పజీవులం మనం. చట్టాలున్నాయి. వాటి ప్రకారమే అన్నీ కొనసాగతాయనే బడి పలుకుల తెలివిడి మనది. కానీ కనపడకుండా జరిగిపోయే నేర సామ్రా జ్యం గురించి మనకు కనీసజ్ఞానం ఎరుక లేకపోయి ఉన్నామనే సంగతిని పాఠంలా చెబు తున్నది కర్నాటకలోని ధర్మస్థల పుణ్యక్షేత్రపు సంఘటన. అది మన దేశంలో ఉన్నప్పటికీ, 'ధర్మస్థల రిపబ్లిక్' అనే పేరుతో డీ గ్యాంగ్ పరిపాలిస్తున్న ప్రాంతమని వెలుగులోకి వచ్చేదాకా దేశానికి తెలియదు. దశాబ్దాలుగా ఆ రిపబ్లిక్‌లో వారి న్యాయాలు, చట్టాలే రాజ్యం చేయటం- వాటికి దేశంలోని సామాన్యులు బలికావటమూ ఇప్పుడు కండ్ల ముందుకు వస్తున్న వాస్తవాలు. "నేను నా స్వహస్తాలతో వందల శవాలను ఈ ధర్మ స్థలలో పూ డ్చివేశాను. బడికెళ్లే అమ్మా యిలు, మహిళలు, సామాన్యులు ఎంతోమంది ప్రాణభయంతో ఇంత కాలం చేశాను. నిజం చెప్పాలని ఇప్పుడు బయటికొచ్చాను. అవి ఎక్కడెక్కడ పూడ్చిపెట్టానో మీకు చూపిస్తాను. ఎవరు ఈ హత్యలు చేశారో కూడా చెబుతాను. మీరు నా మాటలు నమ్ముతారో లేదోనని, నేను పూడ్చిన ఒక శవాన్ని తవ్వి ఆ ఎముకల ఫొటోలు మీ ముందు పెడుతున్నాను. కారకుల పేర్లు సీల్డ్ కవర్లో అందిస్తున్నాను. నేను చెప్పింది తప్పయితే, ఏ శిక్షకయినా సిద్ధం. దయచేసి ఈ నేరాలపై చర్యలు తీసుకోండి" ఇది ధర్మస్థలలోని ఒక పారిశుధ్య కార్మికుడి ఫిర్యాదు. అతనక్కడ 1995 నుండి 2014 వరకు పనిచేశాడు. తననూ తన కుటుంబాన్ని చంపుతామని బెదిరించడం వల్ల ఇంతకాలం వెల్లడిం చలేదనీ చెప్పాడతడు. అతను చెప్పే విషయాలు వింటే ఒళ్లు గగుర్పొ డుస్తుంది. భయకంపితులమ వుతా ము.ఆ నేరాలు ఘోరాలు ఆ ప్రాం తవాసులకు కొత్త కాకపోయినా, దేశానికి తెలిసింది మాత్రం ఇప్పుడే. కర్నాటక మంగుళూరుకు దగ్గరలో ధర్మస్థలలో మంజునాథ ఆలయం చాలా పురాతనమైనది. దాని పక్కనే ఉజిరే అనే గ్రామం, వీటిని ఆనుకుని నేత్రావతి అనే చిన్న నది కూడా ఉంది. ధర్మస్థలలోని ఆలయం జైనులు నిర్వహణలో కొనసాగుతోంది. ఇక్కడున్న కొందరు పెద్దల కనుసన్నల్లోనే ఈ నేరాలు జరుగుతున్నాయని అక్కడివాళ్లకు తెలుసు. కానీ ఎవరూ వాళ్లని ఎదుర్కొని బతికి బట్టకట్టలేరనే భయంతో ఉంటారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2001-11 ఈ పదేండ్ల కాలంలో 452 అసహజ మరణాలు ఇక్కడ సంభవించాయి. ధర్మస్థలకు వచ్చిన అమ్మాయిల అపహరించి, లైంగికదాడి చేసి, హత్యలకు పాల్పడిన ఘట నలు కోకొల్లలు. 1986లో పద్మలత అనే అమ్మాయి తండ్రి కమ్యూనిస్టు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేశాడు. కళాశాలకు వెళ్లిన పద్మలత మళ్లీ తిరిగిరాలేదు. 56 రోజుల తర్వాత నేత్రావతి నది ఒడ్డున శవమై తేలింది.ఒక దళిత కుటుంబం కోసం పోరాడినందుకు వారికి శిక్ష అది. పోలీసులు దర్యాప్తులో ఆసక్తి చూపలేదు. అలాగే వేదవల్లి అనే టీచర్. తన ప్రమోషన్ కోసం కోర్టుకు వెళ్లి తెచ్చుకోవటం, వాళ్లకు అడ్డుగా ఉండ టంతో బాత్రూంలోనే తగులబెట్టారు. మణిపాల్‌లో వైద్య విద్యార్థి అనన్య భట్, స్నేహితులతో కలిసి ధర్మస్థల కొచ్చింది. ఆ తర్వాత కనిపించ కుండా పోయింది. తల్లి సుజాత భట్ పోలీసులకు ఫిర్యా దు చేసింది. వాళ్లు ఫిర్యా దే తీసుకోలేదు. బిడ్డ కోసం తిరు గుతున్న తల్లిని కొట్టి ఆస్పత్రిలో వేశారు దుండగులు. ఇలా వారానికి రెండు మూడు సంఘటనలు జరుగు తూనే ఉంటాయి. ఆడపిల్లలపైనే కాదు, అక్కడ వాళ్ల కు అడ్డువచ్చే వాళ్లనం దరినీ హతమార్చటం యథేచ్ఛగా జరుగుతోంది. ఇక్కడి లైంగికదాడులు, హత్యల విషయమై గౌరీలంకేశ్ తన పత్రికలో చాలా ఏండ్ల క్రితమే రాశారు. ధర్మస్థల గురించిన కథనాలను ప్రచురించారు. వెంటనే ఆ విలేకరిని చంపేశారు. పద్మలత గురించిన వార్తాపత్రికను పంచే పేపర్‌బారును కూడా చంపేశారు. ఆఖరికి గౌరీ లంకేశ్ కూడా హత్యగావింపబడింది. ఎందరో నిజాయితీపరులైన జర్న లిస్టులు హత్య చేయబడ్డారు. లైంగికదాడులు, హత్యలు చేయడమే కాదు, వారి నేర సామ్రాజ్యంలో భూ ఆక్రమణలు, దేవాలయ నిర్వహణ, యాజ మాన్య హక్కులకు సంబంధించిన అంశాలపై వారిదే రాజ్యం. వడ్డీ వ్యాపా రాలు, మఠా నిర్వహణలు, పైకి బాబాల అవతారాలు. వీళ్లకు స్థానిక రాజ కీయ పార్టీల అండదండలు పుష్కలం. ధర్మస్థల దేవాలయ కేంద్రంగా జరు గుతున్న ఈ నేరాలపై ఇప్పటి వరకూ ఏ సనాతన ధర్మ ప్రచారకులుగానీ, ఆధ్యాత్మిక గురువులుకానీ, మతతత్వ వాదులుకానీ నోరెత్తటం లేదు. ఎంతో ధైర్యంచేసి నిజాలను బయటపెట్టిన పారిశుధ్య కార్మికుని ఫిర్యాదుతో మాత్రం ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఇప్పుడు నేర గురుతులను తవ్వేపని జరుగు తోంది.ఎ


# నిఘా వైఫల్యంతోనే కూలిన రాఫెల్!

**విదేశీ మీడియా తాజా కథనం**



**న్యూఢిల్లీ,- ఆగస్టు -03 ప్రభ**
పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో జరిగిన సైనిక ఘర్షణలో తమకు ఎదురైన నష్టంపై భారత్ ఇంతవరకు పెదవి విప్పనప్పటికీ ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఓ రాఫెల్ యుద్ధ విమానాన్ని భారత్ కోల్పోయినట్లు తాజా మీడియా కథనాలు వెల్లడించాయి. అత్యంత శక్తివంతమైన అధునాతన యుద్ధ విమానంగా పేరుగాంచిన ఫ్రెంచ్ తయారీ రాఫెల్ సామర్థ్యంపై అనుమానాలకు తావిచ్చేలా దీని చైనా ప్రత్యామ్నాయ యుద్ధ విమాన పనితీరు కల్పిస్తోంది. అయితే రాఫెల్‌తో వచ్చిన సమస్య ఏమీ లేదని, నిఘా వైఫల్యమే అసలు సమస్యని రాయిటర్స్ వార్తా సంస్థ తాజా కథనం వెల్లడించింది. చైనా తయారీ పీఎల్-15 క్షిపణి సామర్థ్యాన్ని అంచనా వేయడంలో జరిగిన వైఫల్యమే రాఫెల్ కూల్చివేతకు కారణమని రాయిటర్స్ తెలిపింది.నిఘా వ్యవస్థ ఇచ్చిన తప్పుడు సమాచారంతో రాఫెల్ పైలట్లు అతి విశ్వాసంతో వ్యవహరించారని, పాకిస్థానీ ఫైరింగ్ రేంజ్ 150 కిలోమీటర్లకు అవతలే తాము ఉన్నామని వారు భావించారని ఓ భారతీయ అధికారిని ఉటంకిస్తూ వార్తాసంస్థ వెల్లడించింది. దాదాపు 200 కిలోమీటర్ల దూరం నుంచి ప్రయోగించిన పీఎల్-15 క్షిపణి రాఫెల్‌ని కూల్చివేసినట్లు లండన్‌లోని రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన గగనతల యుద్ధ నిపుణుడు జస్టిన్ బ్రాంక్ తెలిపారు. భారత్, పాక్ ఘర్షణలో ఒక్క రాఫెల్‌ని కూడా కోల్పోలేదని విమాన తయారీ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్ చైర్మన్, సీఈఓ ఎరిక్ ట్రాపియర్ గత నెల ప్రకటించారు.అయితే సాంకేతిక లోపం కారణంగా ఓ జెట్ విమానాన్ని భారత్ నష్టపోయిందని ఆయన ఒప్పుకున్నారు. కాగా, రాడార్ సమాచారాన్ని పొందేందుకు తమ జే-10 యుద్ధ విమానాలు భారత్‌కు అత్యంత సమీపం నుంచి ఎగరడానికి వీలుకల్పించే డాటా లింక్ 17 పేరిట ఓ కొత్త వ్యవస్థను పాకిస్థాన్ రూపొందించినట్లు పాకిస్థానీ అధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ కథనం పేర్కొంది. రాఫెల్ నష్టపోయినట్లు భారత్ ఇప్పటివరకు ధ్రువీకరించలేదు. కాగా, ఈ ఆపరేషన్‌లో తమ సైనికులు ఎవరికీ ప్రాణ నష్టం కాని గాయపడడం కాని జరగలేదని భారత్ స్పష్టం చేసింది.

# 24 ఏండ్ల ఏఐ మేధావికి 2,180 కోట్ల ప్యాకేజీ



**వాషింగ్టన్,- ఆగస్టు -03 ప్రభ**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో ఆధిపత్యం కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్న 'మెటా' సంస్థ.. తాజాగా మ్యాట్ డీట్కే (24) అనే ఏఐ పరిశోధకుడికి ఏకంగా 250 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.2,180 కోట్ల) ప్యాకేజీని ఆఫర్ చేసింది. ఇటీవల వాషింగ్టన్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్ నుంచి వైదొలిగిన డీట్కేని నాలుగేండ్లపాటు 'మెటా'లో చేర్చుకునేందుకు తొలుత ఆ సంస్థ 125 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ఆఫర్ చేసింది. కానీ, ఆ ఆఫర్‌ను డీట్కే తిరస్కరించారు. దీంతో 'మెటా' అధిపతి మార్క్ జుకర్‌బెర్గ్ వ్యక్తిగతంగా డీట్కేని కలిసి ఆ ప్యాకేజీని 250 మిలియన్ డాలర్లకు రెట్టింపు చేశారు.విద్యారంగం నుంచి నిష్క్రమించిన తర్వాత డీట్కే సీటెల్‌లోని అలెన్ ఏఐ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేయడంతోపాటు అక్కడ 'మోల్మో' అనే చాట్‌బాట్ రూపకల్పనకు నాయకత్వం వహించారు. కేవలం టెక్స్‌ను మాత్రమే కాకుండా చిత్రాలను, ఆడియోను కూడా అర్థం చేసుకోగలగడం ఈ చాట్‌బాట్ ప్రత్యేకత. 'న్యూర్ ఐపీఎస్-2022'లో ఔట్‌స్టాండింగ్ పేపర్ అవార్డును అందుకున్న తర్వాత డీట్కేకి పరిశోధక వర్గంలో మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత ఆయన 2023 చివర్లో కొందరు భాగస్వాములతో కలిసి 'వెర్సెప్ట్' అనే అంకుర సంస్థను స్థాపించారు. స్వతంత్రంగా ఆన్‌లైన్‌లో నావిగేట్ చేయడంతోపాటు వివిధ పనులను చేయగలిగే అటానమస్ ఏఐ ఏజెంట్లపై ఈ స్టార్టప్ దృష్టి సారించింది. కేవలం 10 మంది బలగాన్ని మాత్రమే కలిగివున్న ఈ కంపెనీ 'గూగుల్' మాజీ సీఈవో ఎరిక్ స్మిత్ సహా పలువురు ఇతర పెట్టుబడిదారుల నుంచి 16.5 మిలియన్ డాలర్ల నిధులను పొందగలిగింది.

# 35 అత్యవసర ఔషధాల ధరలు తగ్గింపు

**దిగిరానున్న బీపీ, షుగర్, నొప్పి నివారణ సహా పలు మందుల ధరలు**



**న్యూఢిల్లీ,- ఆగస్టు -03 ప్రభ**
దేశవ్యాప్తంగా 35 రకాల నిత్యావసర మందుల రిటైల్ ధరలను తగ్గిస్తున్నట్టు జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) ప్రకటించింది. కేంద్ర రసాయనాలు, ఎరువుల మ ంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'ఎన్‌పీపీఏ' ఆదివారం ఈమేరకు ఒక నోటిఫికేషన్ జారీచేసింది.ఈ నిర్ణయంతో మధుమేహం, గుండె సం బంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, నొప్పి నివారణ, యాంటీ బయాటిక్ సహా వివిధ రకాల కీలక ఔషధాల ధరలు తగ్గుతాయని సమాచారం. కొత్తగా నిర్ణయించిన ధరల జాబితాను రిటైల్ వ్యాపారులు, డీలర్లు తమ దుకాణాల్లో స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఎన్‌పీపీఏ పేర్కొన్నది.

# అమెరికాలో భారత సంతతి వృద్ధుల దుర్మరణం

**అదృశ్యమైన ఐదు రోజుల తర్వాత కారు ప్రమాదంలో గుర్తింపు**



**పెన్సిల్వేనియా - ఆగస్టు -03 ప్రభ**
భారత సంతతి కుటుంబానికి చెందిన నలుగురు వృద్ధులు అమెరికాలో అదృశ్యమైన అయిదు రోజుల తర్వాత ఆదివారం విగత జీవులుగా కనిపించారు. కారు ప్రమాదంలో వారం తా మృతి చెందినట్టు మార్షల్ కౌం టీ షెరిఫ్ కార్యాలయం తెలిపింది. వాళ్లు ప్రయాణించిన కారును బిగ్ వీలింగ్ క్రీక్ రోడ్డు కట్ట నుంచి చీలిపోయిన గట్టులో కూలిపోయి ఉన్నట్టు కనుగొన్నారు.అది మారుమూల ప్రాంతం కావడంతో రక్షణ బృందాలు అక్కడికి చేరుకోవడానికి అయిదు గంటలు పట్టింది. మృతులంతా 80 ఏండ్ల పైబడిన వారని.. వారంతా మార్షల్ కౌంటీలో ఇస్కాన్ వ్యవస్థాపకుడి అనుచరులు అభివృద్ధి చేసిన బంగారు మందిర దర్శనానికి వెళుతుండగా ఈ ప్రమా దం జరిగినట్టు తెలిసింది. జూలై 29 నుంచి నలుగురు వృద్ధుల్లో ఎవరూ ఫోన్లలో మాట్లాడలేదని చివరిసారిగా వారంతా ఎరీలోని బర్గర్ కింగ్ అవుట్ లెట్‌లో కనిపించారని స్థానిక మీడియా తెలిపింది.

# బీజేపీ రాష్ట్ర కమిటీలో ప్రక్షాళన?

**-కొత్త వారికి పదవులు దక్కే అవకాశం**



**హైదరాబాద్, ఆగస్టు -03 ప్రభ**
బీజేపీ రాష్ట్ర కమిటీలో భారీ ప్రక్షాళన జరగనుందా? ఇప్పటిదాకా కమిటీలో కొనసాగిన వారిలో చాలామందికి కొత్త కమిటీలో అవకాశం కష్టమేనా? నామ్‌కే వాస్తేగా కమిటీలో ఉన్న నాయకులకు షాక్ తప్పదా? అంటే బీజేపీ వర్గాల్లో అవుననే సమాధానమే వస్తుంది. నూతన కమిటీలోని దాదాపు 70 శాతం పదవులను కొత్త వాళ్లకే కేటాయించబోతున్నారని ఆ పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గత కమిటీల్లో క్రియాశీలకంగా పని చేసిన వారిని మాత్రమే కొనసాగించాలని అధినాయకత్వం అనుకుంటున్నట్టు తెలిసింది. గత ఐదేళ్లలో కొందరు కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు కనీసం పార్టీ కార్యాలయం ముఖం కూడా చూడలేదనే ఆరోపణలున్నాయి. అలాంటి వారికి ఈసారి పదవులు లభించే అవకాశం లేదని అంటున్నారు.గత కమిటీలో 16 మంది అధికార ప్రతినిధులు ఉండగా, వీరిలో పలువురు కేవలం హోదా కోసమే కొనసాగినట్లు విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికార ప్రతినిధుల సంఖ్య తగ్గింపు అంశంపై ముఖ్యనేతల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు, గత కమిటీలో ప్రాతినిధ్యం లేని జిల్లాలకు కొత్త కమిటీలో ప్రాధాన్యం ఇచ్చే అవకాశముందని చెబుతున్నారు. కీలకమైన ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ అధికంగా ఉందని ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు వెల్లడించారు. పార్టీ నియమావళి ప్రకారం, సంస్థాగత ప్రధాన కార్యదర్శితో పాటు నలుగురు ప్రధాన కార్యదర్శులు ఉంటారు. కాగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఈనెల 6న పెద్దపల్లి, మంచిర్యాల, సిర్పూర్-కొమ్రంభీం, 7న భువనగిరి, జనగాం జిల్లాల్లో పర్యటిస్తారు.

